# ప్రేమ వివాహం

కథా నిలయం
5238
శ్రీకాకుళం

కాలేజీ మూడవగంట వినబడింది. విద్యార్థులు టకటకమనే బూట్లు తాకి మెట్లమీద చప్పుడు వినబడేట్టు పరుగెత్తారు. వారి తరగతి మూడో అంతస్తులో ఉన్నది. ఇవాళ ప్రిన్స్పాల్ క్లాస్ తీసుకుంటాడు. మాక్ బెత్ విశదీకరిస్తాడు. ప్రిన్సిపాల్ సురేశ్వరాచారి షేక్స్పియర్ నాటకాలను అద్భుతంగా ఇంటరెస్టింగ్‌గా చెపుతాడు. అందులోనూ విషాదాంతాలు మరీ బాగా మనసుకు హత్తుకునేట్టు చెపుతాడు. క్లాసు వదలి యే విద్యార్థీ పోడు, బెల్ వినబడాలి, లేవాలి. ప్రిన్సిపాల్ డబుల్ యెమ్మే, డాక్టరేట్ గూడా తెచ్చుకున్నాడు గానీ, దానివల్ల ఆయనకేమీ కళ్ళు నెత్తికెక్క లేదు. అసలు ఆ మాటకొస్తే ఆయనకు ఒ టే కన్ను. రెండవది యిన్‌ఫెక్షన్ వచ్చి దృష్టి పోయింది. ప్లాస్టిక్ కన్ను పెట్టించుకున్నాడు. తెలిసినవాళ్ళు తప్పితే కొత్తవాళ్ళు కనుక్కోలేరు. విద్యార్థులు తమ ఆచార్యుని పేరు ఏకాక్షి అని ముద్దుగా పెట్టుకున్నారు. అల్లరి చేయక నిశ్శబ్దంగా కూచుంటారు. ఆచార్యుడు నించునే అభినయిస్తునే నాటకం కళ్ళకు కట్టేటు చదువుతూ చెప్తాడు.

ఇవాళ చిలక రాలేదురా!

ఇహ రాదేమో!

యేం ఫైనల్సు రాయదూ?

అసలు చదువు మానేస్తుందేమో!

తెలివిగలదేనే బై పిసిగూడాను. తేలిగ్గా వైద్యరంగంలో సీటొస్తుంది, ప్రయోగాలు బాగా చేస్తుంది, ప్రొసీజర్ బాగా

రాస్తుందని డెమాన్ స్ట్రేటర్ పొగడుతూ ఉంటాడు. అంత గండ కత్తెరేమొచ్చిందో?

వచ్చిందనే డెమాన్ స్ట్రేటర్ సరస్వతిదేవి అంటున్నది.

పక్కనున్న మిత్రుడు మోచేత్తో పొడవటంతో ఆ కబుర్ల రాయుళ్ళిద్దరూ గుసగుసలు మానేసి ఆచార్యుడు చెప్పే రస వత్తర ఘట్టం వినసాగారు. అంతలోనే గంట వినబడింది.

సాయంకాలం అయింది. టెన్నీస్కోర్టు వదలి, టెన్నీస్ బాట్ పట్టుకుని, కాలేజీగేటు దాటుతూ, వాళ్ళిద్దరూ వెనక్కు చూచారు. వెనకనించి లేడీ స్టూడెంట్స్ మాట్లాడుకుంటూ వస్తు వీరిని దాటి వెళ్ళారు.

నీతో యేమైనా చెప్పిందా?

రేపట్నుంచీ రానేమో అన్నది యింకేం చెప్పలేదు.

ఇల్లు తెలుసా, పోయి చూసొద్దాం.

చాలా దూరమనుకుంటా, నాకూ సరిగా తెలియదు. నడిచే వస్తున్నది, అదుగో ఆటో, పోదాం, ఈ వేళప్పుడు బస్సులో కిక్కిరిసి ఉంటారు.

రామానికి తెలుసుకోవాలని ఉన్నా, యెవర్నీ అడిగే ధైర్యం లేకపోయింది. కట్టుకథలల్లుతారు. ఒకసారి మార్కెట్లో కంటబడిందిగానీ అందలేదు. మరోసారి రెడీమేడ్ గుడ్డల షాపులో సహాధ్యాయి రామానికి చిలక అందింది.

నమస్తే పరీక్ష వ్రాయకుండా కాలేజీకి స్వస్తి చెప్పారేం? అనడిగాడు యెలాగైతేనేం అందింది గదా అని.

క్లిష్ట పరిస్థితులొచ్చాయి, అవి దాటి రాలేకపోయినా. చాలా థాంక్స్, నేనింకా గుర్తున్నానే, డిగ్రీ వదులుకున్నానని బాధపడినట్టున్నారు. మీ మొహం చెపుతున్నది.

ఈ అబ్బాయి యెవరు? మీ పోలికలున్నాయే, అక్క కొడుకా, దుస్తులు కొంటున్నారా బాబుకి.

అవునండీ, బాగా ఊహించారు. మా అబ్బాయే.

పిల్లల్ని సాకుతున్నారా? మీకు బాగా మాలిమి అయినట్టున్నాడు, మీ కొంగు వదలటం లేదు.

థాంక్స్, అన్నీ సరిగా ఊహిస్తున్నారు. మా అక్కా బావా విమాన ప్రమాదంలో పోయారు. మా అమ్మ పిల్లల్ని తెచ్చేసింది, అంతా చిన్న పిల్లలే, మా అమ్మ వాళ్ళ ప్రాపర్టీ చూసి డబ్బు కలెక్ట్‌చేసి తేవాలి, అందుకని పిల్లల్ని నేనే సాకాలి.

ప్రైవేట్‌గా పరీక్ష వ్రాసేయక పోయారూ?

యెలా? సైన్సెస్, మీకు తెలుసుగా, అప్పియరై, ఫెయిలై ఉంటే, మీరు చెప్పేది వీలౌతుంది, అసలే ఫైనల్స్ వ్రాయకపోతే ప్రైవేట్‌గా రానీయరు.

కనపడుతూ వుంటారనుకుంటా, ఇల్లు తెలియదు, లేకపోతే నేనే వచ్చేవాడినే, మీ దగ్గర చనవూ లేదు నాకు, మీరు మరీ బెట్టుగా యెటో చూస్తు వెళ్ళిపోయేవారు, బాబూ! యీ బంతి బావుందా? ఈ టోపీ పెట్టుకుని సైకిలెక్కి తిరుగుతూ ఆడుకోవాలి.

పిల్లవాడు ఆ రెండూ అందుకుని థాంక్స్ చెప్పాడు. సుశీ! చాక్లెట్ లాగూ చాలు పోదాం అని లాగసాగాడు.

పిన్నీ! అని పిలవడేం? రామం ఆశ్చర్యంతో అడిగాడు.

మా వాళ్ళు నవ్వులాటకి అలా అలవాటు చేశారు, పిల్లవాడు లాగుతుంటే గుడ్‌బై చెప్పి వెళ్ళిపోయింది, రామం అటే చూశాడు.

2

"అదే ప్రేమ వివాహం వెలిగించింది. ఒకటిదాటితే ఒకటి క్లిష్టసమస్యలూ, మరొక గడ్డుపరిస్థితీ, ఆర్థికదుస్థితీ అనారోగ్యము లొంగదీసి అలాచేశాయి సుశీని, దిట్ట గనక, గుంభనగా వుండి, నెట్టుకొస్తున్నది." అన్నది వనమాల.

"మనం గూడా అలాచేయగలిగితే బాగుండు. నా మటుకు నేను అయిష్టంగానే చదువుతున్నా. మానాన్న తీసుకో మన్న గ్రూప్ నాకు రాదు. పిలకపట్టుకుని పెకిలాగించాడనుకో, ఈచదువపూర్తి అయేప్పటికి చత్వారంవచ్చి, రిటైర్‌డక్షన్ యేజ్ దాటిపోయేట్టున్నది వనమాలా! సుశీయెక్కడున్నదో యెలావున్నదో చూడాలనిపిసుంది నాకు. "అన్నది శశిరేఖ. ప్రస్తుతం బెంగుళూరులో వున్నారని మా వూరివాళ్ళన్నారు. మావూరు గుడివాడ, సుశీతల్లి పుట్టిల్లు గుడివాడ. మనం వినోదయాత్ర పెట్టుకుని బెంగుళూరు వెళితే యిల్లు కనుక్కునేప్పటికి హితమారుతుంది. యేదైనా వనిమీద వెళ్లి వచ్చేడు పట్టుకుందాము మీరు గాఢ మిత్రులుగాదే నీకాయాట మెందుకు కలిగిందీ?"

"నీవూ గాథ మిత్రురాలివి గాదు. అయినా వాకబ్ చేసి తెలుసుకున్నావు. ఆరాటం కాకపోతే క్యూరియాసిటీ అయివుండాలి అన్నది. వనమాల

నేను డిడక్ట్ చేశా, అని నవ్వింది శశిరేఖ. "నేనూ వింటాను లేడీ షెర్లాక్‌హోమ్స్, యేం తెలిసిందీ? కేసుసాల్వ చేశావా? నేరపరిశోధకశాఖలో చేరుతావా?" వనమాల హాస్యమాడింది,

నాకైతే ఆశాఖలోనే చేరాలని వున్నది. యెప్పుడూ సందడిగావుంటుంది, బాగాపొద్దుబోతుంది. అలసా యూనిఫామే నన్ను కట్టేస్తుంది.'

యేమో దేవుడు నీకోర్కె తీరుస్తాడేమో. ఐపియస్‌కి అప్పియల్ కా. అదివదిలేద్దాం యేమని డిడక్ట్ చెశావు?

చెప్తాలే. సుశీహీరో వుద్యోగం వెలిగిస్తూవుండడా? దూరశ్రవణంవుండదూ? టెలిఫోన్ డైరెక్టరీ వుండదూ? దాంట్లో నంబరు వెతుకుదాము.

ఇదేనా నీ డిడక్షన్ మనకు సుశీయే తెలుసు. దానిహీరో తెలియదు, దానిపేరు టెలిఫోన్ డైరక్టరీలో యెలావుంటుందీ? ఫైనల్స్‌వ్రాయకుండా మాయమైన స్త్రీ నంబర్ అని వెతుకుదామా? శశిరేఖ నవ్వింది. "ఫైనల్ పరీక్షకు అప్పియర్ కాకపోవటానికి సుశీకి పెద్ద కారణమే వున్నదప్పుడు' అనీసన్నగానవ్వింది.

యేమిటా కారణం? సస్పెన్సు సృష్టించావే? లేడీహోమ్స్!

సరీగ్గా పరీక్ష నాటికి సుశీమెటర్నిటీ వార్డులో వున్నది, అడపాదడపా సుశీవాంతిచేసుకుంటుంటే నేగమనించా. 'ఒంట్లో బాగాలేదా? యేదన్నా అరగలేదా?" అని అడిగితే ఔను,? అన్నది. కాని అవి వేవిళ్లు, సుశీకి వింతఅందమొచ్చింది- ఓసారిషటిల్ ఆడుతూ పడిపోయింది. మళ్లాఅడిగాను. తల తిరిగింది అనిలేచింది డాక్టర్నికన్సల్ చేద్దాంరా అన్నా. వద్దు అని, పీజుకిడబ్బేదీ అని నవేస్తూ గబగబా వెళ్లిపోయింది.

అదంతా విని వనమాల ఆశ్చర్యపడింది. "అలాకనపడలేదే సుశీ." అన్నది.

సన్నగా బలహీనంగా వుండెది, మోటు చీరలుకట్టేది, లేదా పంజాబీ దుస్తులు వదులుగా బరువుగా వున్నవి వేసుకునేది, కొంతమందికి సరీగ్గాకనపడదు. తొమ్మిదోనెల వచ్చాక గానీ సరీగ్గా కనపడదు."

చాలా తెలుసే నీకూ. పోనీ అలాచూసినా, పెళ్ళికి ఆహ్వానం రాలేదు.

అదే జరగలేదు. అందుకే ఆహ్వానం లేదు.

పోనీ తర్వాత పూర్తిచేసుకోవచ్చుగా.

యెలాచేస్తుంది. ఇంటిదగ్గర బాధ్యతలూ, పసిబిడ్డా ఆర్థిక యిబ్బందులూ, ఇంటి పనీ అందుకోవాలి, ఇడిచాలాక అనారోగ్యం.

సెరిమొనీ యెందుకునేదో డిడక్ట్ చేయలానీవూ?

సరీగ్గా చిన్న తప్పులేకుండా చేయలి, సరైనా సమాధానం యేంజరిగిందీ వచ్చేస్తుంది. అదే ప్రయత్నిస్తున్నా

పోనీయిది చెప్పు. ఇప్పుడు ఒకచోట యెలావున్నారూ హీరోది వేరేకులమా! అ దీ యి బ్బ ం ది తెస్తుందే. కొంచెం వూహించా. కథలు చదువుతా, పేపర్ చదువుతా ఇలా అయి వుంటుందా అని ఆలోచిస్తా.

హీరోకి జంఝాటం యిష్టంలేదు స్వేచ్ఛా పరిణయం యిష్టం, చాటు పరిణయం చేటుతెస్తుదని, అదికొన్ని యిబ్బందులు తెచ్చింది, సంపాయించింది సంపాయించినట్టు అయిపోగా, అప్పులు గూడా అయినాయి బంధువుల రాకపోకలతో, మంచికిపోతే చెడు యెదురౌరుంది, చుట్టాలు కట్టెలు అని తెలిసీ వస్తుంది, అందరికీ దూరంగాపోతూ, తోడు కోసం రక్షణ కోసం, సుశీ పొదుపరి అని కనిబెట్టి తీసికెళ్లాడు హీరో యేదో ప్రైవేట్ ఫర్మ్‌లో పనిపంపాయించాడు, అదీ పార్ట్‌టైమ్ జాబ్, పత్రికావిలేఖరిగా కొన్నాళ్ళు పనిచేశాడు, మెడికల్ రిప్రెజెంటిల్‌గా కొన్నాళ్ళు పనిచేశాడు.

చాలావూహించగలిగావే లేడీహోమ్స్! ఇప్పుడేం వెలిగిస్తున్నాడుటా?

స్టెనో, మంచిస్నేహితులున్నారు, ఒకఛానల్ వడుపుతున్నాడు, దూరదర్శన్‌లో వార్తలు చదువుతాడు.

కర్ణపిశాచి వున్నదేమో నీకు, నాకు ఒక్కటీ వూహకందలేదు, డిగ్రీలు కొట్టటం, యేదైనా వుద్యోగం రాగానే దాన్ని

చేయటంలో మునగానాం తేలానాం మంచి ఆసక్తివున్నా వూహించటం చాతగాదు, వోనీ ప్రేమవివాహం వెలిగిద్దా మన్నా అదీ చాతకాలేదు, నూఅన్న వైదీకం మేజస్ట్రేటూ. ఓ కన్ను నా మీదుంచుతాడు, రావోదాం, యేదో ఒకరోజున కలుసుకోవోతాముటలే.

3

వనం! వనం! గుడ్‌లక్. నేను కర్నూల్‌కాంప్ వెళ్తున్నా సుశీ అవూళ్లోవున్నదని తెలిసింది. నేను, వర్క్ ట్రెయినింగ్‌కి యింటర్వ్యూ కొచ్చేవారిని సెలెక్ట్‌చేయాలి, ప్రశ్నలేయుటమే నాసంతు ఓవారం వుండచ్చు, నీకు వీలౌతుందా మన కుతూహలంచాలావరకు తీరచ్చు అవూళ్ళోనే. నామీద ఆశలు పెంచుకుంటున్నా నాబోయ్‌ఫ్రెండ్‌వున్నాడు, అతను యస్పీగా ప్రమోషన్‌పొంది బదిలీ అయివెళ్ళాడు, తన క్వార్టర్సుకే రమ్మన్నాడు, సుశీని వెతికిపట్టచ్చు యేమంటావు? అన్నది సంతోషంతో ఉద్రేకపడింది_ చేతులో ఫోనున్నది

చాలాసంతోషం శశిరేఖా! గుడ్‌న్యూస్, నన్నా ఊరూ ఆడపిల్లల కాలేజీ ప్రిన్సిపాల్‌గా వేశారు, ఇవాళేటయులు దేరుతున్నా, వోగానే ఛార్జ్‌తీసుకోవాలి, ఇంతవరకూ, ప్రిన్సిపాల్‌గా ఉన్నామె, రిసెర్చ్ చేస్తున్నదిట, డాక్టరేట్ తెచ్చుకోవాలిట తిరుపతి యూనివర్సిటీలో ఆమెకు గైడ్‌ఉన్నదిట గైడ్‌యింట్లోనే సాయంగావుండి, దీసిస్ పెట్టియాలిట మూడేళ్లూ పూర్తికావస్తున్నదట స్కాలర్‌షిప్ ఆగిపోయిందిట, అందుకని శెలవుపెట్టి వెళ్ళిందిట, మనం తప్పకుండా సుశీని వెతికి పట్టుకుందాము.

అంత బాధలేదు వనం చెప్పానుగదూ నా బోయ్‌ఫ్రెండు యస్పీ అని ఆయన మిత్రుడు పరిశోధనశాఖలో ఉన్నాడు

త్వరగానే సుశీ యిల్లు కనిపెట్టేస్తాడని భరోసాయిచ్చాడు, బై బై, అని పెట్టేసింది.

4

మూడు కొత్త మొహాలూ, రెండు తెలిసిన మొహాలూ చూసింది సుశీ.

ఇలా కుర్చీల్లో కూచోండి వస్తున్నా, ఈ కర్టెన్ పైకి కట్టి వస్తా అన్నది, తాడు ముడివేసి వచ్చింది.

అతిధులు ఆసీనులైనారు, ఒకామె అడిగింది.

ఈమేనా మీ సహాధ్యాయి? ఇల్లు సరిగా కనుక్కున్నా మా గంటనించీ తిరుగుతున్నాము.

ఈమే, మీరు సాయపడకపోతే, యింకా టైం పట్టేది.

రెండవ ఆమె అడిగింది, ఈ వూరు అత్తవారి వూరా? పుట్టిన వూరా? ఉద్యోగరీత్యా ఉంటున్నారా?

శశిరేఖ నోటిమీద వేలుంచుకుని నవ్వుతూ చూసింది.

వాళ్ళది ప్రేమ వివాహం, అంటే లౌ మారేజ్, మీరడిగే వాళ్ళు వేరే ఊళ్ళో ఉన్నారు.

నాలుగువేపులా చూస్తు కూచున్నారు, సాయంసమయం.

సుశీ పెద్ద ట్రేలో డ్రింకులూ, కేకుముక్కలూ, బిస్కట్లూ, యాపిల్ ముక్కలు ప్లేట్లల్లో వుంచి తెచ్చి మధ్యగా గుండ్రని బల్లమీదుంచింది.

తీసుకోండి, చాలా శ్రమపడి వెతుకుతూ వచ్చినట్టున్నారు చమటలు పోస్తున్నాయి అన్నది. మళ్ళా వెళ్ళి స్టాండు వుండి

పొడుగ్గా ఉన్న ఫాన్ తెచ్చి తిప్పింది, తానూ కూచున్నది.

ఇప్పుడివన్నీ యెందుకోయీ? అన్నది వనమాల.

అన్నీ యేమున్నాయీ? మాట్లాడుకుంటూ తిందాము. నన్ను మరిచిపోలేదు మీరిద్దరూ, థాంక్స్ యేమిటంటున్నావు? నాది లా మారేజనా విశదీకరిస్తున్నావు? యాపిల్ ముక్క అందుకుంటూ అన్నది.

కాదా మరి? ఒప్పేమన్నాను యెందుకు బాధ?

కాదనే నా అభిప్రాయం, కంటికి కనపడేదంతా యదార్థం కాదు, మనం వినేదంతా నిజం కాదు.

మరేమనమన్నావు సుశీ! వీళ్ళు మనవాళ్ళే, జాబ్స్ చేస్తున్నారు. ఈమె కలెక్టరాఫీసులో క్లర్క్ హేమంత యెమ్మే ఆర్థికశాస్త్రం. ఈమె బాంక్ ఉద్యోగి యెమ్మే, ఈమె వుమెన్స్ కాలేజీలో లెక్చరర్ యెమ్మెస్సీ లెక్కలు, లేడీస్ క్లబ్ మెంబరుగా నువ్వు తెలుసన్నది, చూపిస్తావని మాతో వచ్చింది, ఈమె నీకిరువాగులవారినీ అడుగుతుంటే అలా చెప్పాల్సి వచ్చింది. పోనీ యిపుడు నువ్వు చెప్పు, యేమనమంటావు?

యెలా చెప్పినా బాధపడను కానీ, నువ్వు చెప్పినది మాత్రం కాదు, అదంతా మిధ్య, మాయ, ఒక విధంగా అది ఆపద్ధర్మం అంటే సరిపోతుందేమో, యెలాగో శ్రమపడి యిల్లు కనుక్కున్నారు నాలోరోజులుండండి పండు తింటూ అన్నది సుశీ.

తప్పకుండా సుశీ! ఇంకా యింటి సదుపాయం లేదు, నేను గెస్ట్‌హౌస్‌లో ఒక రూమ్‌లో ఉంటున్నా అన్నది వనమాల.

నేను సర్వెస్ క్వార్టర్స్‌లో చిన్నగది యిస్తే అందులో దిగాను, గదీ బాగా లేదు, భోజనం బాగా లేదు, వచ్చిమిరప, యెండుమిరప వాటికవే వేసి వండుతాడు వంటవాడు.

లెక్చరర్ సుగుణ అన్నది, ఇల్లు చాలా బావుందండీ, గ్రాండ్‌గా ఉన్నది, విశాలంగా ఉండి మహల్‌లాగా ఉన్నది, యేది కొనుక్కోవాలన్నా అన్నీ దగ్గరే మీకు, ఇంత యిల్లా మీ కోసమే, అద్దె యెక్కువే అయి వుండాలి, డ్రింక్ చప్పరిస్తు అన్ని వేపులా చూస్తు అన్నది, నాకు క్వార్టర్సని రెండు గదు లిచ్చారు, చాలా వేడి, సీలింగ్‌ఫాన్ లేదు, అదే సద్దుకుపోవాలి, ఇంటికోసం చూస్తున్నా.

ఇంత యిల్లా మా కోసం కాదు, మహారాజులా జీవించా లట, దేశబంధు సి ఆర్ దాస్‌గారిని ప్రిన్స్ అనేవారుట, యెప్పుడూ యింటినిండా చుట్టాలూ, మిత్రులూ, అదిథీ, అభ్యా గతీ ఉండాలి, పెద్ద యింట్లో ఉంటే విశాలభావాలు కలుగుతా యట, లింగు లిటుకు అని చిన్న యింట్లో ఉంటే యిరుకయితే సంకుచిత తత్త్వం యేర్పడుతుందట, మీకు యిబ్బంది లేక పోతే, మంచి వసతి గల యిల్లు దొరికేవరకు మేడమీద ఉం డచ్చు, మేడమీద గదులు ఖాళీయే.

వంటమనిషి ఉన్నాదా? అనడిగింది హేమలత.

లేదు, నేనే చేస్తా, ఇప్పుడన్నీ పొట్లాలేగా, అప్పటికప్పుడు తయారు చేయచ్చు, కుక్కర్స్ ఉన్నాయి. యెమర్జన్సీ వస్తే వంటామెను పట్టుకొస్తారు.

తమాషాగా మాట్లాడుతున్నారే, యెమర్జన్సీ అంటే?

అంటే మడీతడీ ఆచారం గలవాళ్ళు పెద్దవాళ్ళు వస్తే, వంటామె వచ్చి వారిని మెప్పిస్తుంది, స్పెషల్ వంట చేస్తుంది, మడిబట్టలారేసి, ఆరాక మడతలు పెట్టి వారున్నాచోట, పెట్టమన్నచోట పెడుతుంది, టేబిల్ మీల్సుండవు, అరిటాకులూ, పీటలూ ఆమె వంగి వడ్డిస్తుంది.

ఓహో! అని నవ్వుతున్నారు.

వాళ్ళట్లా మాట్లాడుతుండగానే దీపాలు వెలిగాయి, సుశీ జీవిత భాగస్వామి శ్యామసుందర్ వచ్చేశాడు, పార్క్‌కి వెళ్ళిన పిల్లలు వచ్చేశారు.

సుశీ లేచి అందర్నీ పరిచయం చేసింది, అతన్ని వారికి పరిచయం చేసింది.

నన్ను చూసి పోదామని వచ్చారు అన్నది.

పైన వుండచ్చు, ఖాళీ గదులున్నాయి అన్నాడు శ్యామసుందర్. సుశీ వేపు తిరిగి, రాత్రి పన్నెండు గంటల రైల్లో మా వాళ్ళు వస్తున్నారు, శ్రీశైలంలో రుద్రయాగం చూడటానికి వస్తున్నారట, మా అన్నాయి ఫోన్ చేసి చెప్పాడు, నువ్వు ఉప్మా చేసి మూతపెట్టి ఉంచు. పెరుగు, మజ్జిగ, అరిటిపళ్ళు, చేయగలిగితే కాసిని గారెలూ చేసి వుంచు. గారెలు మెత్తగా ఉండాలి. మా అమ్మాయికి అరగవు, మూతలు పెట్టి ఉంచు, వంటమనిషి వచ్చి చేసి వెళ్ళిందని చెప్తా, మనకు కారేజీ వస్తుందీ పూట, రెస్టారెంట్ యజమాని కూతురుకి దూరదర్శన్ స్టేషన్లో వార్తలు చెప్పే జాబ్ యిప్పించా గదూ, ఈ పూటకి మాత్రం పంపుతాడు చంద్రమోహన్. నలుగురికి

పంపితే పదిమందికి సరిపోతుంది, నువ్వేం చేయక్కర్లా అని దర్పం వెల్లడి అయేట్లు అన్నాడు.

థాంక్స్, మీరు చేయమన్నవి చేసి వుంచుతా.

అతిధులూలేచారు, కాళ్లీడ్చుకుంటూ పోయి రుచీ పచీ లేని తిండి నినాలని విచారిస్తున్నాము, నిద్రకూడా కరవయేది ఇప్పుడు సంతోషంగా వున్నాము

ఈచుట్టుపట్ల అన్నీ చూపిస్తా. సుంకేసులాదామ్, కొండా రెడ్డి బలబురుజు, శ్రీశైలం యింకావున్నాయి, అల్లిపురం చాలా థాంక్సెసార్

ఆదివారం పొద్దున్నే చుట్టాలు తిరుపతివెళ్తే, అతిధులను శ్యామసుందర్ పరిసరాలు చూపటానికి తీసి కెళ్లాడు, రాత్రి పొద్దుబోయి వచ్చి భోజనాలుకాగానే పడకలమీద చేరారు,

వనజాలకి నిద్రబట్టలేదు, కడుపులో బాగాలేదు, హోటల్ భోజనం పడలేదు, నిద్రపట్టించుకోవాలని ప్రయత్నిస్తున్నాదె ఇటూ అటూ మసులుతున్నది, తామియిల్లు చేరేప్పటికి ఖుశీ భోజనాలు కానిచ్చి, గిన్నెలవతపడేసి తలుపులేసుకుని మంచి నిద్రలోవుంటుంది, పిల్లలెప్పుడో బెడ్రూముల్లో నిద్రబోతు వుంటారు, అని నవ్వాడు శ్యామసుందర్ కాని అంతామేలుకుని వుండి లైట్లు వెసి వుంచారు గేటుదగ్గిర శ్వేతా అనే కుక్కగూడా మేలుకునేవుంది, తోకాడిస్తూ గొలుసులాక్కుంటూ యెదు రొచ్చింది,

గుడ్డలు మార్చుకుని కాళ్ళుచేతులూ మొహం కడుక్కు వచ్చేప్పటికి బల్లమీద అన్నీ అమర్చి వడ్డనచేస్తున్న సుశీ పిల్లలు ఐస్‌వాటర్ గ్లాసుల్లో పోస్తున్నారు, సరదాగా భోజనాలై నై, తల్లీపిల్లలే టేబుల్‌ఖాళీచేసితుడిచి బీడాల పళ్లెం గాజుద మధ్యగాపుంచారు.

గదితలుపులు గడియపెట్ట లేదు శశిరేఖ బాత్‌రూమ్‌కి వెళ్లాల్సివస్తే గడియతీస్తే చప్పుడౌతుంది, అన్నది, తలుపు వోరగా వేసింది, మాటలు వినిపిస్తున్నాయి యెదుటిగది నుండి మా వాళ్లువస్తే యెదురెళ్ళి పలకరించవేం, కలుపుగోలుతనంగా వుండలేవూ? నీకు చెప్పాలని వుంటుంది, కంట్రోల్‌చేసుకో. మర్యాదగా, దయగావుంటే నష్టమేంలేదుగా, అది పేరిమికుని గొంతు అనుకున్నది వనమాల, మొహం మీద చేతులుంచుకున్నది ఫాన్‌తిరుగున్నది కానీ వేడిగానే వున్నది.

పలకరించానండీ, ఆహ్వానించాను గూడానూ, మీవాళ్ళే వినపడనట్టూ, పనిమనిషి పలకరిస్తున్నట్టూ యెటోచూస్తూ వెళ్ళి మీగదిలో దూరారు, శ్యామాను చూసిపోదామని వచ్చాము నీకోసంకాదు, అన్నది చివరిగెస్టు అది సుశీగొంతు అనుకున్నది శశిరేఖ. పూసుకు తిరదటం నేర్చుకో నీకేమంచిది, పోయేదేం లేదుగా నీకు కల్చర్‌తక్కువ, పెడకట్టెలాగా ఉంటావు, యేమో చెప్పలేం పోయేవేమైనావున్నాయేమో కిందటిసారి చుట్టాలు వచ్చినప్పుడు మంచాలు రెండు పోయాయి. రోజ్‌వుడ్ కొత్తవి ఫోల్డింగ్‌వి, మీరు నైలాన్‌నవారు గూడా మంచాలతోయిచ్చారు, పిల్లలు నేలమీద పవ్వళించారు,

దెప్పిపొడవటం బాగావచ్చు నీకు సొంపుగామాట్లాడుట యేరాదు, కట్టెవిరిచి పొయిలో పెట్టినట్లుంటాయి నీమాటలు కాస్త అహం తగ్గించుకో.

అలాగే, అలాగే. ఇంకావున్నాయి గుర్తురాలేదల్లెవున్నది పుల్లవిరుపు మాటలు మాట్టాడకు యెడమొహం పెడమొహం గా వుండాలా అందరెదుటా పొరుగింటిపోయిరాయి.

పన్నెండుదాటింది వేడితగ్గిచల్లబడుతున్నది, తొలకరి చినుకులు పడుతున్నాయెమో నేలమీద వానచినుకులు పడిన వాసనా, చల్లనిగాలీ, కిటికీలోంచి వచ్చాయి, వనమాలకి నెప్పితగ్గి నిద్రపట్టింది, శశిరేఖ కలగంటున్నది.

## 6

శ్యామసుందర్ బాంక్‌కి వెళ్ళాడు, ఇద్దరు వంటవాళ్ళు వంట చేస్తున్నారు. పొద్దున కాఫీ ఫలహారాలైనాయి, కొంతమంది సాన్నానాలుచేసి కొత్తబట్టలేసుకున్నారు, కొంతమంది స్నానా లకి తయారవుతున్నారు శ్యామసుందర్ తల్లి కామాక్షమ్మ నేలమీద కూచుని కాళ్ళునెప్పి అని జాండుంబామ్ రుద్దుతున్నది అక్కడే కొంచెం పక్కగా కుర్చీలోకూచుని, దినపత్రికచదువు తున్న వనమాల నడిగింది ఆమెమెళ్లో పచ్చతాడూ నల్ల పూసలు లేవు అని గమనించింది,

ఇంకా పెళ్ళి చేసుకోలేదూ? మీవాళ్ళు తొందరపెట్టరూ?

పెట్టరండి నాకు చెయ్యంగానే, తక్కినపిల్లలు తమకూ చెయ్యమంటారని భయం, పత్రికప్రక్కనుంచి అన్నది.

పోనీ నువ్వే చేసుకోరాదూ? ఇప్పుడంతా ప్రేమవివాహా లేగా కట్నం కుమ్మరించే బాధవుండదు.

ఉండదుగానండీ, అందులోవున్న ఇబ్బంది యేమనగామొదట తనతో ఖుషీగా తిరగమని వుదారంగా అడుగుతాడు పెళ్ళికొడుకు తరవాత శోభనానికి తొందరపడి సూచనగ చీకట్లోఒంటరిగా కలుసుకోమంటాడు గాకీ, ఛస్తేపెళ్ళిమాట త్తడు మెత్తమెత్తగావుంటె మొత్తబుద్ధవుతుంది, మెల్లిగా చావుకబుర్లు చెపుతాడండీ, చీకటిమాటున చేటుపనులు చేసేవాడూ, కులంపోతుందీ, మీఅమ్మకు మంచి పేరులేదట, మీ నాన్న హత్యానేరంలో విచారించబడ్డాడుట అంటూ నసుగుతాడు వాడు నసిగేవన్నీ నిజంకాదను కోండీ, కట్నంతోనే రావాలని, అలాటి గుండెలు మండేమాటాలు చెపుతాడు, చాటు ప్రణయంచేటు తెస్తుందని వుహకందదుట పెళ్లికే అడ్డం కులన్నీ. ఇంకావాగుతూ కామాక్షమ్మ వేపుచూస్తే ఆమె యెటో తలతిప్పి యేదో చూస్తున్నది.

మేడమీద కొంతమంది నిష్ఠాపరులు విడిగా పీటలమీద కూచుని కొసాకులు అరిటాకులు విస్తళ్ళలో భోజనాలు కానిచ్చారు. కొద్దిమంది నాగరకులు టేబిల్‌మీల్సు తీసుకున్నారు, భోజనాలే హరినామ స్మరణ అని, రాజకీయాలు. లోకాభిరామాయణం అంశాలమీద సంభాషణలు దొర్లించారు.

7

డౌన్‌స్టేర్స్‌లో శ్యామసుందర్ నవ్వుతూ భోజనం కానిస్తున్నాడు, డైనింగ్ టేబిల్ పెద్దదే, పన్నెండుమంది ఒకేసారి తినచ్చు, అతిథులు సంతోషంగా తింటున్నారు.

మనువులు కుదిర్చే మాణిక్యాలరావు వచ్చాడాఫీసుకి సుశీ! కమీషన్ లేక రోజులు గడ్డుగా గడుస్తున్నాయట, 'పెళ్ళి పందిరి' అని కొన్నాళ్ళు ఒక పత్రిక నడిపాడు. వరుడు కావలెను వధువు కావలెను అనే హెడ్ లైన్స్‌తో ఆకర్షించేవాడు, మిరియాల చారు వేడిది చప్పరిస్తు తాగుతున్నాడు.

శశిరేఖ అందుకున్నది, అప్పడం నలిపి కూరా అన్నంలో కలిపింది.

వరవిక్రయం అనే నాటకంలో లాగా మీకూ భాగముంటుందేమో, శ్యామసుందర్‌గారు కట్నం మొదలెడితే మాణిక్యాలరావుగారు అయిదొందల చొప్పున పెంచుతూ పోతారు, మధ్యలో పేరయ్యకి వంద ముట్టవచ్చు, ఇప్పటి ధరల ప్రకారం లక్షతో మొదలెడితే పది లకారాల వరకూ వెళ్ళచ్చు, స్థిరాస్తిగానీ, షేర్లుగానీ, ప్లాట్లుగానీ పిల్లపేర రిజిష్టర్ చేయమనచ్చు. ఆ లెక్కన పదివేలదాకా మాణిక్యాలరావుగారికి ముట్టచ్చు, ఇల్లు కట్టిస్తున్నాడో లేక దొంతరసౌధంలో ఒక భాగం కొంటున్నాడో, అది అప్పు అయిందేమో తీర్చాలేమో, బాంక్ యేజెంటుని కదిలించి ఉండాలి. మిరియాల పొడివున్న అప్పడం తింటున్నది, వనమాల వేపు చూసింది.

వనమాల తలొంచుకుని ఒక్కొక్కటీ కానిస్తున్నది.

ఇప్పుడు పెళ్ళి పందిరి, వాంటెడ్ కాలమ్ కన్నా ప్రేమ వివాహమే లాభసాటి. పెద్ద పెద్ద ఆశయాలూ, నమ్మకాలూ వల్లించి, వెడ్డింగ్ యొగ్గొట్టి ఖర్చులు మిగుల్చుకోవచ్చు, తర్వాత మగమహారాజునని అధికారం చెలాయించవచ్చు, నీదే తప్పు

అని గుర్తుచేస్తు, నాది ఔదార్యం, మంచివాడిని గనక నిన్నేలు కుంటూ నీ పిల్లల్ని చదివిస్తున్నాను అనే అవకాశం ఉంటుంది.

సుశీ నవ్వుతూనే చారు పోసుకుని అన్నం కలుపుకుంటూ అందుకున్నది, అంతేకాదు వనమాలా! ఇంకా లాభాలున్నాయి, అన్నీ లాభాలే ప్రేమ వివాహంలో, తాము సంఘ కట్టుబాట్లనూ, నీతినీ దాటలేదని మాట్లాడుతూ, యెదుటివారిని తప్పులెన్నచ్చు, వాళ్ళకున్న హక్కులు వాడుకోవచ్చు, పక్కగా చూస్తు నోరెత్త కుండా చేయచ్చు, డబ్బు యివ్వాల్సి వస్తే, దీనాలాపాలా డబ్బు నీకు యెంత యిచ్చినా చాలదు అనచ్చు, తనవేపువారి కార్యకలాపములకు హాజరై విలువైన కానుకలు చదివించ వచ్చు.

శ్యామసుందర్ మొహం యెర్రబడసాగింది.

నీకు జెలసీ, అసహనం, తొందరపాటూ, దుడుకుమాటలూ యెక్కువౌతున్నాయి. నిగ్రహం నేర్చుకో, అసభ్యంగా ప్రవర్తిస్తున్నావు.

విన్నారుగా, యెంత లలిత పదాలు వేసి తెలుగులో బుద్ధి చెప్పారో, అదంతా ప్రేమేనని నమ్మి, మీరు కూడా నావల్లేనే వారిది ప్రేమ వివాహం అనిపించుకోండి అని నవ్వుతునది సుశీ వంక వనమాల చూసి తానూ నవ్వింది.

నియంత వివాహం అంటే సరిగ్గా సరిపోతుందేమో. ఒక నాడు ప్రపంచాన్ని గడగడలాడించిన హిట్లర్ గూడా పెళ్ళాడాడు. యేవా అనే అమ్మాయిని బాగా నొవ్వనాడేవాడు, దూరంగా యెక్కడో ఉండమనేవాడు.

అట్టాటి హీరోనేమనాలీ? శశిరేఖ అడిగింది.

నెగెటివ్ హీరో అనాలి, సుశీ జవాబిచ్చింది.

తెలుగులో చెప్పవోయీ వనమాల అడిగింది.

ప్రతికూల నాయకుడు అంటారు.

ప్రతికూలుడు నాయకుడెట్లా అవుతాడూ? శఠుడు కాదూ?

ప్రతికూలంగా ప్రవర్తిస్తూనే నాయికను వదలడు, తనను వదిలి యెటూ పోనీయడు, యెకరం స్థలంలో పెద్ద బంగ్లాలో వదిలేసి పోతే, చిన్న బిడ్డలను కాపాడుకుంటూ, యిల్లు మానేజ్ చేసుకుంటూ, అందంగా ఉంచుతూ, పాతివ్రత్యం వెలిగిస్తు పొదుపుగా గూడా ఉండాలి అన్నది సుశీ.

శ్యామసుందర్ వాదించాడు, అది ప్రతికూలత యెట్లా అవుతుందీ? మళ్ళీ అదే ఊరు వేస్తే, మళ్ళా అంత మంచి బంగ్లా దొరుకుతుందా, అందుకని ఉంచి వెళ్ళాను, నీకన్నీ తప్పుగా తోస్తాయి, నీ ఫ్రెండ్స్ నీ పక్షం గదా అని దాడి చేస్తున్నావు.

ఉన్న సంగతి చెపితే దాడి యెట్లా అయిందీ? మీరు కొన్నాళ్ళు మీ పై అధికారులను అదే పనిగా ఆకాశానికెత్తితే నేను యెత్తాలి, యెక్కడో వ్యవహారం బెడుస్తుంది. వాళ్ళు మిమ్మల్ని హర్ట్ చేస్తారేమో, ఆ పాటవాళ్ళలో తప్పులూ, అన్యాయాలూ కనబడి, వాళ్ళను హేట్ చేయటం మొదలు పెట్టగానే, నేను గూడా వెంటనే ప్లేట్ ఫిరాయించి వాళ్ళని ద్వేషించాలి. తప్పు పట్టాలి, మీ పక్షం మాట్లాడాలి. నా

బుర్రలో స్వంత ఐడియాస్ ఉండగూడదు. ఆ పెళ్ళి పేరు నియంత పెళ్ళే.

యే పెళ్ళి అయితే నేమిటీ? సంతానవతివై నావా లేదా? ముద్దుగా పెంచుకున్నావా లేదా? గెలవాలనే అన్నాడు.

యేదీ నాకా గర్వమూ లేకుండా చేశారుగా, వేపిళ్ళూ అని తెలియగానే అని తల వెనక్కు వాల్చి నవ్వసాగింది సుశీ.

అంత నవ్వెందుకొస్తుందీ? వెనక్కు పడిపోతావేమో. శ్యామసుందర్ కోపం దాచుకుంటూ అన్నాడు.

పెళ్లికాలేదని వేవిళ్ళు అగుతాయా అని ఒక సామెత ఉన్నది లెండి, సరిగ్గా అలాగే అయిందని నవ్వు వచ్చింది, వేవిళ్లూ అని వినగానే ఓ యెబార్షనిస్టుని వెంటేసుకొచ్చి శాంబరీ ఉపయోగించి, అని నవ్వుతూనే ఉన్నది సుశీ ఈమాటు వనమాలా శశిరేఖా గూడా ఆమెతో కలిశారు, శ్యామసుందర్ వాళ్లిద్దర్నీ కన్నార్పకుండా చూశాడు.

మీకు తెలుగు నుడికారం రాదేమో. శాంబరీ విద్య అన్నా, యక్షిణీ విద్య అన్నా, మహామాయా అన్నా బురిడీ వేసి తాను చేయదల్చుకున్నది చేసేయటం దానికేదో మలామా పూసి నీమంచికే చేశాననటం,

ఓహో! అని తానూ నవ్వగలిగాడు శ్యామసుందర్.

ఉత్తరాలొచ్చే వేళ అయింది పోస్ట్‌మాన్ వచ్చి ఉత్తరం అని అరిచి బల్లమీద పడేసి వెళ్ళాడు.

భోజనాలైనై శ్యామసుందర్ లేచి బేసిన్‌లో చేయి కడుక్కొని టవల్‌తో తుడుచుకుంటూ వెళ్లి ఉత్తరం తీశాడు.

## 8

తొమ్మిదికావస్తున్నది, పెద్దాపిన్నా నిద్రకు పడుతున్నారు, వనమాలా శశిరేఖా హాలులో కూచున్నారు. పనిమనిషి సుశీ అన్నీ సర్దేశి బల్లతుడిచి గ్లాసులు కడుగుతున్నారు.

శ్యామసుందర్ ఫోన్‌చేసి, రైలుటైమ్ అడిగి తెలుసు

ఇవాళ లేట్, గంటలేట్, పన్నెండింటికి వస్తుంది ఎక్స్ప్రెస్! వనమాలకి శశిరేఖకీ చిన్నగా వినబడుతూనే వున్నది, అది అయిపోగానే శ్యామసుందర్ దుస్తులు మార్చుకొచ్చాడు, ఈమాటు ఉద్యోగసంబంధమైన మాటలు ఫోనులో మాట్లాడాడు, కిందవుంచితే మళ్ళామోగింది. బదలీ ఆపించమని ఒక ఫ్రెండ్ అడుగుతున్నాడు, వాళ్ళమ్మాయి బృందగానంలో పాల్గొంటుందట, అవకాశం యిప్పించాలిట వనమాల శశిరేఖ బెడ్ రూమ్‌లోకి వెళ్ళబోతున్నారు. పది అయింది, గడియారం గంటలు కొట్టింది, పత్రికలు బల్ల మీదుంచారు.

సుశీ! మనం స్టేషనికి వెళ్ళాలి వంటవాళ్లు చేసినవేమైనా కింద యిచ్చి వెళ్లారా? తీసికెళ్లాలి, పొట్లాలు కట్టు, అన్నాడు శ్యామసుందర్, వాళ్లిద్దరూ బెడ్‌రూమ్‌లోకి వెళ్టం చూశాడు.

యేం లేవండీ అన్నీ అయిపోయినై పనిమనిషి గిన్నెలు తెచ్చి దొడ్లోవుంచి వెళ్లిపోయింది. బిడ్డకు జ్వరంట యెందుకు పొట్లాలు?

మామేనగోడలూ ఫామిలీ యార్మైల్లో కలకత్తా వెళ్తున్నారట, తిరిగి వచ్చేప్పుడు దిగుతామనీ, అన్నీ తెచ్చుకునే టైమ్ లేదనీ యేమనుకోవద్దనీ ఉత్తరం వ్రాసింది.

బాగా నేవున్నది దానికి పోట్లాలెందుకూ?

మనం స్టేషన్కి వెళ్లాలి యేమైనా తీసికెళ్లాలి గబా గబా యేదైనా చేసి పొట్లం కట్టేయి.

దోవలో కొనచ్చుగా.

అవేవో రుచీపచీ లేనివి. గొడ్డుకారం, చిన్నపిల్లలు తినలేరు, నువ్వేదో చేసుకుని పొద్దుటికి దాచుకుంటావుగా, ఒక గంటలో చేసేయాలి, మనం బయలుదేరాలి.

యేం చేయమంటారు?

స్వీట్ పులావ్, వెజిటబుల్ కుర్మా, మైసూర్ బొండాలూ, పెరుగు చాలు.

అన్నీ గంటలో ఔతాయా?

ఇన్స్టెంట్ ప్యాకెట్సు లేవూ? అని నవ్వి వెళ్ళిపోయాడు.

వాళ్ళిద్దరూ యింటికి వచ్చేప్పటికి ఒంటిగంట అయింది. తాళం తిప్పుతున్న చప్పుడు, తలుపు చప్పుడు వినబడి వనమాలకి శశిరేఖకి సగం మెలకువ వచ్చింది.

## 9

శశిరేఖ బోయ్ఫ్రెండ్ సుధాకర్ వచ్చాడు.

ఇక్కడ దిగావేం? నా క్వార్టర్స్కి రమ్మంటినే? అన్నాడు.

మీరు ఔటాఫ్ స్టేషన్ అని మీ డిపార్ట్‌మెంట్‌వారు ఫోన్‌లో జవాబిచ్చారు. సమయానికి మా ఫ్రెండ్స్ అందారు, వాళ్ళ సాయంతో వనమాలా నేనూ వచ్చాము, వీళ్ళ భవనం సౌకర్యంగా ఉన్నది. ఈ సుశీ బోయ్‌ఫ్రెండ్ యెప్పుడూ నవ్వుతూ ఫ్రెండ్లీగా మాట్లాడుతాడు. మీవల్లే ముసముసలాడడు, విడిగా విడిది గది యిచ్చాడు. అందులో మనిద్దరం మాట్లాడుతున్నాము. స్వంత సిస్టర్స్‌ని చూసినట్టు చూస్తాడు, ఈ చుట్టుపట్ల అన్నీ చూపించి తెచ్చాడు.

బోయి ఫ్రెండేమిటీ? స్టుపిడ్‌లాగా మాట్లాడుతున్నావు, ఇంట్లో యెదిగిన పిల్లలు ఆయన పోలికలు గలవారు కనపడుతుంటే అని సగం ఆశ్చర్యం పోతూ అడిగాడు సుధాకర్.

నేను స్టుపిడ్‌ను గాను, తెలివిగానే మట్లాడుతున్నా, వాళ్ళు శాస్త్రీయంగా సెరిమొనీ జరుపుకోలేదు. ప్రేమవివాహం చేసుకున్నారు అంటినా మా సుశీకి కోపమొచ్చి వాదించి నోరు మూయిస్తుంది, నేను దానితో గెలవలేను అన్నది నెమ్మదిగా, ఈ మాటు సుధాకర్ పూర్తిగా ఆశ్చర్యపోయాడు, అలా యెవరన్నా నమ్ముతారూ? పిల్లలు కలిగారు అని నసిగాడు.

అదే సుశీ బోయ్‌ఫ్రెండూ అనేది, సెరిమొనీ లేకపోతేనేం పిల్లల్నిచ్చానా? అదే పదివేలు అనుకుని సంతోషంగా ఉండి పూసుకు (రుగుతూ నవ్వుతూ మాట్లాడాలట. నిన్నెవరూ యేమనలేదు అంటాడట

మరి ఆమె, ఆమె! అని మెడ గోక్కుంటూ బుర్ర గోక్కున్నాడు, గొంతు పెకలించుకుని ప్రశ్న వచ్చింది, మరి ఆమె

యెదురు చెప్పదు, కనబడుతున్నదా సంగతి, తాడు కట్టించుకోలేదంటుంటివి.

అది విశదీకరించి అణిచి వుంచాడు, 'సెరిమొనీ లేదే తప్పచేశానే' అని అణిగి వుండాలట, యెవరన్నా కించ పరిచినా వాళ్ళు గొప్పవాళ్ళూ కాదుట, సుశీ కొద్దిదీ గాదుట, ఉండండి వాకిట్లో యెవరో వచ్చినట్టున్నారు, సుశీ కిచెన్‌లో ఉన్నట్టున్నది, అని యెదుటినించి లేచిపోయింది శశిరేఖ, వాకిలివేపే చూశాడు సుధాకర్.

శ్యామసుందర్ కార్లోనించి దిగాడు. తలుపు తీసి పట్టుకున్నాడు, అతిధులు దిగారు. పిల్లలు లోపలికి పరుగెత్తారు, నాలుగేళ్ళ బిడ్డనెత్తుకుని ఒకామె మెట్లెక్కింది, శశిరేఖవేపు చూడనన్నా చూడలేదు.

భోజనాల వేళకి, అన్నీ అమర్చింది సుశీ, బంధువు ఇందిర అవురావుర్న తింటున్నది, శశి నించుని వడ్డిస్తున్నది.

మీకు గుర్తున్నదీ, కిందటిసారి వచ్చినప్పుడు, మా డిలీప్ బాబు వచ్చీరాని మాటలతో అన్నం అడిగి పెట్టించుకు తిన్నాడు, మీరు పెట్టిందేదో తిని అల్లరి చేయకుండా వెళ్ళాడు.

ఆ గుర్తున్నది, మీ పోలికే, చాలా సభ్యత తెలుసు, హింస యిష్టం లేదు, ఉన్నదానితో తృప్తిగలిగి ఉంటాడు, బాగా అభివృద్ధిలోకి వస్తాడు అన్నది సుశీ నెయ్యి వడ్డిస్తున్నది.

ఇందిర తృప్తిపడ మందహాసం చేసింది.

మేము స్నానాలు చేసేప్పటికి పైతొట్టిలో నీళ్ళయిపోయినట్టున్నయ్యి, కొనాలా, మా ఊళ్ళో కొనాల్సిందే, టాంకరుకి ఫోన్ చేయాల్సిందే, సిటీ లైఫ్ అనే పేరే -ని, అన్నిటికి

యిబ్బందే, పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నది ఊరగాయ ముక్కలు చప్పరించి తింటూ వెన్న తినేస్తున్నది.

కొనక్కర్లేదు, గొట్టపుబావి ఉన్నది, పదిహేను నిమిషాల కల్లా కావల్సినన్ని నీళ్ళు పైకెక్కుతాయి. మీరు యిబ్బంది పడతారనే బోర్‌వెల్ వేయించారు, ఖర్చులాయనవే, ఇ.టీ వారు వద్దంటున్నా సరే, చాలా ధైర్యశాలి మీ మామయ్య. అనుకున్న పని చేసి తీరుతారు, మంచి వరపతి గూడా ఉన్నది, నిమిషాల మీద చేయిస్తారు మీ మామయ్య అని మీగడ పెరుగు వేసింది.

మా పిల్లలకి ఖారంగా తినటం అలవాటు, నెయ్యి బాగా వెయ్యాలి గుర్తున్నదీ? తన పిల్లల్ని నవ్వుతూ చూసింది.

ఆ గుర్తున్నది, ఇదుగో మిరప్పళ్ళ ఖారం, ఇదుగో నెయ్యి.

ఇందిర నవ్వి వాళ్ళెవరన్నట్టు కళ్ళు తిప్పి తల ఫూపి కళ్ళతోనే ప్రశ్నించింది.

వనమాలా శశిరేఖా యిందాకటినించీ వింటూ చూస్తూనే వున్నారు. శశిరేఖ నవ్వుతూనే అన్నది. మమ్మల్నే అడగచ్చండీ, మీరు బంధువులైతే మేము సహాధ్యాయులం మాసుశీ డిగ్రీలి, గడ్డిపోచకింద జనుకట్టి, నట్టేట్లో దూకి వరకాయ ప్రవేశం చేసినప్పటినుంచీ, దానివియోగం భరించలేక, కూపీ లాగుతూనేవున్నాము అంటూ వనమాల వేవుచూసింది. వనమాల నవ్వుతూనే కంటిన్యూ చెసింది. అసలు డిగ్రీ కెందుకు సంస్కారం చేసిందో మాకంతుబట్టలేదు. మా డెమాన్

స్ప్రిటర్సు ప్రయోగాలు బాగా చేసేది అనేవారు. వారికీ సుశీ యే శరీరంలోదూరిందీ తెలియరాలేదు. ఫొ సీజర్ వ్రాసిన నోట్‌బుక్స్ లాబ్‌లోనేవున్నాయి, ఇదుగో యీలేడీషెర్లాక్‌హోమ్స్ డిడక్ట్‌చేసింది, దాంతో సుశీ ప్స్యూడో లేడీ శామ్‌సుందర్ అనే శరీరంలో దూరిందని కనిపెట్టింది. యేరూపంలో వున్నా యెందులో దూరినా సుశీ సుశీయే, దాన్ని చూడాలనిపించి, వచ్చి చెడీ శాయుంగు విన్నపాలై, దాన్ని దర్శించాము అయితే మేమూహించని ఆదరగౌరవాలు లభించాయి, శ్యామసుందర్ గారు మమ్మల్ని ఆత్మబంధువుల్ని ట్రీట్‌చేసినట్టు ట్రీట్‌చేసి, యిక్కడే వుండమనటమే గాక, యీ చుట్టుపక్కల చూడదగ్గవన్నీ, చూపించి తెచ్చారు, వెళ్ళిపోతామంటే తనకు ఛానల్ వున్నదని, ఇంటర్వ్యూ యిద్దురుగాని అని ఆపేశారు. ఈమె ఉమెన్స్‌కాలేజీప్రిన్సిపాల్, నేను అసిస్టెంట్ డైరెక్టర్‌ఆఫ్ నర్సింగ్ శ్యామసుందర్‌గారు దొడ్డబాబు అని రెండవసారి అన్నీ వడ్డించుకుంటూ తినసాగింది, పిల్లలు వనమాలనీ, శశిరేఖనీ పార్క్‌కి తీసికెళ్ళారు.

ఇందిర సుశీకి ఒక తెల్లరాళ్ళ కంఠాభరణం నక్షత్రాల ఆకారంలో ఉన్నది. తన మెడలోది తీసి చూపిస్తూ అడుగుతూ ఉండటం గమనించారు. వచ్చిక నేలమీద కూచుని ఉన్నారు వాళ్ళిద్దరూ.

నేను దీనిని అమ్ముతున్నా, రాళ్ళు నీరు దిగినై, పాత బంగారం ధరకి తగ్గించి అమ్ముతా, అది కొనాలి బాగున్నది, చౌకగా వస్తున్నదని మామయ్యతో చెప్పి కొనుక్కోవాలి మీరు.

సుశీ నవ్వుతూ తల అడ్డంగా తిప్పింది, మీ మామయ్యను అడగను, నేను కొనుక్కోను, నా వంటిమీద యే నగ చూసినా, ద్రావిడ స్త్రీలాగా ఉన్నావు. లాంబాడీలాగా ఉన్నావు! అని గేలి చేస్తారు, తీసి పెట్టెలో దాచాననుకోండి, మా వాళ్ళు వచ్చి, నగలు చేయించలా? అంటారు. 'చేయించారు' అని పెట్టుకున్నాననుకోండి, అది బావున్నది యిచ్చేయి, నీకు మళ్ళా చేయిస్తాడులే చాలా సంపాయిస్తున్నాడు అని తీసుకుపోతారు. మీ మామయ్య ఆ నగ పెట్టుకోటం లేదని గమనించి, ఆ నగ యేదీ? మెరుగు పెట్టిస్తాను అని అడిగితే, మా వాళ్ళకిచ్చాను అన్నాననుకోండి, మీ వాళ్ళకు వస్తువూ డబ్బూ రెండూ యివ్వాలా? నన్నడిగి డబ్బు తీసుకున్నారుగా అని యేకాదశీ వ్రతం పడతారు, యెందుకొచ్చిన కష్టం, మీ మామయ్యకే ఇవ్వండి, ఆయనే మంచి ధరకి అమ్మి డబ్బు చేసిపెడతారు, మీ అమ్మగారు తన పగడాల హారం పెరిగిపోయిందని అమ్మిపెట్టమన్నారు. అల్లిన తీగ నకిలీ తీగ అని కత్తిరించి పగడాలు తూచారట, వెయ్యి ధర పలికినై, తెచ్చిచ్చారు అని తీయగా సుందరంగా నవ్వింది సుశీ.

వనమాల శశిరేఖను మోచేత్తో నెట్టి నవ్వింది.

## 10

ఉన్న సందడి చాలక, సుశీవేపు వాళ్ళూ దిగారు, పిల్లాపాపతో వచ్చేశారు. వస్తూనే సుశీ తల్లి, అంతకు ముందే యింట్లో వెలిసినవారిని గమనించింది. తల తాటించింది, ముక్కు పీక్కుని మూతి విరిచి, ముసుగు లాక్కుని లోపలికి నడిచింది, ఆమె వెనకాలే గూడ్సు బండీ బెదురుతూ నడిచింది.

సుశీ తల్లికి కోల్డ్‌వార్ యిష్టం. ముఖాముఖం యిష్టం లేదు.

వీళ్ళెక్కడికూడా వస్తున్నారూ? యేనాడేం చేశారు నీకూ? పురుడు పోశారా? పుణ్యం చూశారా? యే మొహాలు పెట్టుకుని వచ్చారూ అని సాధిస్తూనే స్నానాలు కానిచ్చింది, వండి ఉన్న వంట తానే వడ్డించిం ది. గుడ్డలు మాసినై అని సబ్బులో ముంచి తీసి ఊరికి దొడ్డినిండా తాళ్ళమీద ఆరేసింది, అక్కడే నేలమీద కొంగు పరుచుకు పడుకున్నది, కొత్త గుడ్డలట, పోతాయట.

గిన్నెలు తోమి బోర్లిస్తు పనిమనిషి అడిగింది, యెవ రెత్తుకు పోతారూ? ప్రహరీ ఉన్నదిగా?

యేమో చెప్పలేం, రోజులు మారాయి, ఉన్నవాళ్ళే యెత్తుకుపోతారు, లేకనా? గుణపట్లాటిది, ప్రహరీ అడ్డుపడు తుందా? మనుషుల్నే వంచించి, మత్తు చల్లి యెత్తుకుపోతారు అని కళ్ళు టపటపా ఆర్పి ముడుచుకు పడుకున్నది.

శ్యామసుందర్ వచ్చాడు, తనవారినందరినీ పైనే వుండ మని కట్టడి చేశాడు, వంట గూడా పైనే, వంటవాళ్ళు సంతో షించారు. మంచి గాలీ, వెలుతురూ, మేడలో చేస్తున్నామనే సంతోషం.

సుశీ తల్లి సుబ్బమ్మకిది అవమానంగా తోచింది, ముక్కుతూ మూలుగుతూ అధికారం చెలాయిస్తు, యెర్రగా చూస్తు వంట చేసింది గానీ నస పెట్టింది, అందులో దర్పం వెల్లడౌతుంది.

సుశీ! మేం పోతాం, ఇక్కడే ఉండాలని రాలేదుగా, ఇంటినిండా ధాన్యం బస్తాలుంచి వచ్చాము, ఖమ్మగా దంపుడు బియ్యంవన్నం, నూకలనెయ్యీ, అంట్లు తోమి తెల్లగా మల్లె పూలల్లే చేసి బోర్లించే చాకలి పార్వతి. 'కాళ్ళు వడిపోన్నయ్యే' అంటే వెన్న తెండి అమ్మగారూ! అని కాళ్ళు రుద్ది నెప్పి తగ్గించి వెన్ను రాచి వెళ్తుంది. ఇంత ఊరగాయ పారేస్తా అంతే, ఇదేం పనిమనిషీ! ఒక్క పనీ సరీగ్గా చేయదు. చెప్పేది చెవిన వేసుకోదు, నురో పెట్టు వేయవే పిల్లా అని దగ్గర్నుంచుంటే బట్ట లక్కడొదిలేసి వెళ్ళిందా మనిషి. ఇల్లు రెండు నిమిషాల్లో చిమ్ము తుంది, యే పని చెప్పినా డబ్బు రాల్చాలా? చీరలివ్వాలా? అని తల తాటించింది.

ఇక్కడంతేనమ్మా! అది మానేస్తే మేడంతా నేనే చిమ్మాలి అని చెపుతుండగా శ్యామసుందర్ అప్ప సరోజినమ్మ కిందికి దిగి వచ్చింది. సుశీ వేపే చూస్తు అన్నది.

నాలుగున్నర అయింది, వంటవాళ్ళు రాలేదు, వేరే మనిషికి కబురు పెట్టావా? అని దర్జాగా కషన్ కుర్చీలో కూచుని కాళ్ళు పైకి పెట్టుకున్నది.

నాకు వంటవాళ్ళ లిస్టు తెలియదండీ. మీ తమ్ముడికే తెలుసు. మీకు పనికివస్తే నన్ను చేయమంటే నేనే చేస్తా, మీ తల్లిగారికి ఫలహారం మీరు చేయాలేమో అన్నది సుశీ.

ఇవాళ యేకాదశి, రాత్రికి మా అమ్మ యేమీ తినదు. మంచినీళ్ళు తాగి పక్క వేసుకు పడుకుంటుందిట.

అక్కడే నేలమీద పడుకుని వారపత్రిక చదువుతున్నది

సుశీ అక్క. విడో, పెద్ద జుట్టు, వాయిల్ చీరా రవికా, నవ్వుతూ లేచి కూచుని సరోజినమ్మను అడిగింది.

నే వండనా, బంగాళదుంపల కూరా, పెసరపచ్చడి, ఇంగువ చారూ చాలా.

నువ్వు చేస్తే మాకు పనికిరాదు, ఆ జుట్టెందకూ అన్నది.

దాంతో సుబ్బమ్మ ఛరుగ్రిన కత్తి దూసి గదిలోంచి వచ్చింది.

అబ్బో! యేమాచారం! యేం మడి? నీ తమ్ముడు చేసిన నిర్వాకం పనికి వచ్చిందీ? వాడ డబ్బు పనికి వచ్చింది, ఈ కులం ఆ కులం అని లేదు. అందర్నీ తెచ్చి బల్లచుట్టూ కూచుని తినేవాళ్ళ ఆచారం నాకు తెలియదూ? జంతికలూ, మినపసున్ని వేరుశనగ వప్పుండలూ యెవరూ చూడకుండా అర్ధరాత్రి చాటుగా తినే ఆచారం నాకు తెలియదా? ఆచారవ్రత్! అలా అంటూ, ఒట్టి సవిరించుకుంటూ, కొంగు విదిలిస్తు ముసుగు పీక్కుంటూ బహిరంగంగా దూషించసాగింది.

కూతుర్ని లాక్కెళ్ళి కుర్చీలో కూలేసింది. కూతురు పెద్దగా నవ్వసాగింది.

వాళ్ళు పైనించి ఊడి పడినట్టూ, తల్లి గర్భాన జన్మించనట్టూ కుర్చీలో బైఠాయించి దాష్టీకం వెలిగిస్తుంటే, నువ్వు దాసీదానిలాగా నేలమీద, ఆవిడగారి కాళ్ళవద్ద కూచుంటావా? నీకేం తక్కువ? నామోషీ లేదూ? కన్ను గుడ్డా? కాలు కుంటా? అందచందాలు లేవా? ఆస్తిపాస్తుల్లేవా? అని చిందులేస్తు యతిప్రాసలు లోకోక్తులు దొర్లిస్తున్నది.

సుశీ స్టోర్‌రూమ్‌లో కెళ్ళి ప్లాస్టిక్ అల్లిక బుట్టలో తినే పదార్థాల పొట్లాలుంచి, పెద్ద ఫ్లాస్కు నిండా కాఫీ నింపి మూత బిగించి తెచ్చింది. సరోజినమ్మ కందించింది.

అవి బ్రాహ్మల భోజన కాఫీ ఫలహారశాల నుంచి మీ తమ్ముడు పొట్లాలు కట్టించి పంపారు. పైకి తీసికెళ్ళండి, రాత్రికి వంటవాళ్ళు కారియర్ తెస్తారట పెళ్ళికి వెళ్ళాలంట, అందుకని రాలేడట. యెవరూ వండక్కర్లేదట.

వనమాలా శశిరేఖా కారు దిగి లోపలికొచ్చారు.

సుశీ! ఈ సంచీలో ఆపిల్ పళ్ళూ, అనాసా, ద్రాక్ష, జామ, అరటిపళ్ళూ ఉన్నాయి. వాళ్ళమ్మగారికోసమని శ్యామ సుందర్ యిచ్చారు. నువ్వు పైకి వెళ్ళచ్చా? మేము వెళ్ళి యివ్వచ్చా? ద్వారబంధం వద్ద పెట్టిరామా? అని నవ్వు దాచుకున్నారు.

సుశీ నవ్వి సరోజినమ్మ వంక చూసింది.

వాటిని కడగాలి అన్నదావిడ.

సరే అని తీసికెళ్ళింది సుశీ, ఈ లోపల సరోజినమ్మ పైకి వెళ్ళి అన్నీ అక్కడుంచి మళ్ళా వచ్చింది. కడిగి అందించిన పళ్ళ సంచీ తీసికెళ్ళింది.

శశిరేఖ నవ్వుతూ సుబ్బమ్మకో సంచీ అందించింది.

ఇవి మీకు పిన్నిగారూ! దానిమ్మ పండి బాగా విచ్చింది. పచ్చి కిస్‌మిస్, మొక్కజొన్న పొత్తులు, తేగలు, బొండాలు.

నీకు మర్యాద తెలుసమ్మాయ్! నీకు మంచి మొగుడొస్తాడు. అన్నీ నాకిష్టమైనవే తెచ్చావు, చెప్పించుకోకుండా.

అందరు మొగులూ మంచివారే పిన్నిగారూ!

వనమాల ఓసారి మేడమీదికి చూసింది. మళ్ళా సుబ్బమ్మను చూసింది. నేను వంటచేస్తే మీకు పనికి వస్తుందా పిన్నిగారూ! పాపం సుశీకి పని యెక్కువైంది. మేము రేపు వెళ్ళిపోతాం, శశిరేఖను వరించినవాడు యింకా పెళ్ళి కాలేదనుకోండి.

ఇక్కడొద్దు, యేకాంతం లేదు, ఇల్లు నిండిపోయింది, పోదాం రా అని శశిని బలవంతపెడ్తున్నాడు.

పెళ్ళి చేసుకోలేదంటుంటివి, ఒంటరిగా అతనితో యెలా వెళ్తుందీ నీ చెలికత్తె? అన్నది సుబ్బమ్మ, అప్పుడే కిస్‌మిస్ పళ్ళూ, దానిమ్మ గింజలూ చప్పరించి తినేస్తున్నది. కూతురికి అరచెక్క యిచ్చింది, కిస్‌మిస్ తుంపి యిచ్చింది. పిల్లలకి తేగలూ మొక్కజొన్నా వంచింది సుబ్బమ్మ.

చేసుకోకపోతేనే యిరువాగులవారికీ లాభం పిన్నిగారూ! శ్రమ తప్పుతుంది, పెళ్ళి ఖర్చులు మిగుల్తాయి, క్షమించినట్టు మాట్లాడుతూ, వస్తూ పోతూ హక్కు ప్రకటించవచ్చు, మా అబ్బాయిని మేము చదివించుకున్నాము అని లా పాయింట్ యెత్తచ్చు. వ్రతం తప్పినా ఫలం దక్కలే పిచ్చిపిల్లా! నువ్వు చేసిన పని బాగాలేదని బ్లాక్‌మెయిల్ చేయచ్చు, అదంతా లాభమే గదూ? అని బాత్‌రూమ్‌లో దూరి తలుపు వేసుకున్నది.

సుబ్బమ్మా నవ్వింది. అర్థంగానట్టూ, వినపడనట్టూ చూసింది.

తేగలు కాల్చినవే తెచ్చిందిరా కాంతా! వేరుశనక్కాయలు ఉడకపెట్టినవే, చాలా రుచి, ఒలిచి తాను తింటూ పిల్లలకీ పంచింది.

వనమాలా శశిరేఖా సాయపడుతూ సుశీతోపాటు తామూ వంటచేశారు. కందిపచ్చడీ, మామిడల్లం పచ్చడీ, దొండకాయ వేపుడూ, చారూ, అప్పడాలూ, వడియాలూ, ఆవకాయా, వెన్న, పెరుగు బజ్జీలు.

భోజనాలైపై, గిన్నెలు దొడ్లో వుంచి వచ్చి కబుర్లాడుతున్నారు. శ్యామసుందర్ వంటవాళ్ళతోనూ కారేజీలతోనూ వచ్చాడు, పైకి పోవాలని వంటవాళ్ళకు చెప్పాడు.

నేనూ పైకి పోతున్నా, మీ భోజనాలైనట్లున్నాయి అన్నాడు సుశీని చూస్తూ.

శశిరేఖ లేచి నవ్వుతూ అన్నది. మీకోసమని అన్నీ కారియర్లలో నద్ది యీగిల్ ఫ్లాస్కుల్లో ఉంచాము. ఈ పూట మేము వంటచేశాము. మా చేతి వంట తినాల్సిందే, మీకుం పోదుగా అన్నది, డైనింగ్ టేబిల్ వేపు వెళ్ళింది.

శ్యామసుందర్ భోజనం కానిస్తూనే పైకి వెళ్ళాడు.

దూరదర్శన్ మీద చిత్రాలు చూసి అవిలిస్తు నిద్ర కొరిగారు. వనమాలా శశిరేఖా హాల్లోనే సోఫా కం బెడ్ పిడ దీసి వాటిమీద పడుకున్నారు. తక్కినవాళ్ళు గదుల్లో మంచాల మీదా, నేలమీదా నిద్రబోయినారు. వాళ్ళ వద్దే సుశీ చాపమీద పడుకున్నది.

రాత్రి రెండు గంటలకి వనమాలకి శశిరేఖకి మెలకువ వచ్చింది. వత్తిగిలి పడుకున్నారు.

సుబ్బమ్మ కూతుర్ని లేపి చాలా మెల్లిగా అడుగుతున్నది. సుశీ! నీకు తీరికలేదు, బట్టలు కొనలేదు, డబ్బు పారేస్తే పొద్దున అరుగంటల రైలుకు వెళ్ళిపోతాం, రైలు ఛార్జీలివ్వాలి. అతని యెదుట అడిగితే బావుండదు. సుశీ లేచి బీరువా తీసి పర్సు తీసి తల్లికందించింది.

తెల్లారుతున్నది అయిదున్నర అయింది, నీళ్ళు పట్టాలి, పాల పొట్లాలందుకోవాలి, పనిమనిషి వచ్చేసింది, ఆమె టీ యివ్వాలి, సుశీలేచి లైటు వేసి స్టౌ వెలిగించి నీళ్ళు పెట్టింది. పన్లన్నీ గబగబా చేస్తున్నది. శ్యామసుందర్ మేడ దిగి వచ్చాడు.

మన బీరువాలో యేంతున్నది? డబ్బు లేదుగానీ అహంకారం కావాల్సినంత వున్నది. నోరు మూసుకుని వుండలేరటనా? నువ్వు మీ వాళ్ళను కంట్రోల్ చేయలేవూ? టికెట్ కొని తెచ్చిస్తా అని చెయ్యి జాపాడు.

వాళ్ళే కొనుక్కుంటారట, టీ తాగి పోతారుట, చేస్తున్నా, గోడకున్న తాళాలగుత్తి అందించింది సుశీ.

బతికాం, అంతా ఒక్కసారే దిగబడ్డారే, కొట్టుకుంటారో తిట్టుకుంటారోనని ఒలే భయం వేసింది. తాళాలగుత్తి మేకుకి పెట్టి నవ్వి, నేను స్నానం చేయాలి అంటూ వెళ్ళిపోయాడు.

పనిమనిషి ఆటోలు కేకవేసి తెచ్చింది, వేడి వేడి చిప్కా

ఇడ్లీ, బజ్జీలూ తిని టీ తాగి, పెట్టెలు పట్టుకుని వెళ్ళి రెండు ఆటో ల్లోనూ కూచున్నారు. తొంగి చూస్తు తల్లి సుబ్బమ్మ అన్నది.

సుశీ! అన్నదమ్ములనీ, అప్ప చెల్లెళ్ళనీ వచ్చి చూసి పోతూ ఉండాలి. మరీ వైరమున్నట్లు రావు, నీ అత్తవాళ్లు బాగా లేవు. బళ్ళు వరుగుదీసినై.

పైన వంటవాళ్ళు అన్నీ సిద్ధం చేసి అతిథులకు అమర్చారు.

వనమాల క్వార్టర్సు శుభ్రం చేయించి, అన్నీ సర్ది వచ్చింది. సాయంకాలమైంది. వీక్లీ చదువుతూ వరండాలో కూచున్నది.

వర్తకులిద్దరు గుడ్డలమూటలతో వచ్చి చాప తెమ్మన్నారు. వనమాల తెచ్చి చాప పరిచింది. దానిమీద చీరలు పరుస్తు అన్నారు.

మీరే యెన్నిక చేసి తీసుకుంటారని, కొట్టుకొచ్చి శ్యామ సుందరం బాబు యింటికి తీసికెళ్ళమని పంపారు, మీరేనా తీసుకునేది.

నేను కాదు, నేను బంధువును కాను. లోపలున్నారు. చెప్పి వస్తానుండండి అని లోపలికెళ్ళి సుశీకి చెప్పింది

మరో పదినిమిషాలకి మేడ దిగి వచ్చారంతా, వర్తకులు విసుగులేకుండా అన్నీ మడతలు విప్పి గూడా చూపుతున్నారు.

ఇదెంత? చాలా బాగున్నది, కొంచెం తగ్గిస్తారా? అన్నది వెల వున్న లెబెల్ చూసింది.

బాబు బిల్లు చెల్లిస్తారమ్మా, మీరల్లా మీకు నచ్చినవి యెన్నిక చేసి తీసుకోటమే, ఇవి పిల్లలకి రెడీమేడ్ దుస్తులు

అక్కడే నిలబడి చూస్తున్న సుశీని మేనగోడలు ఇందిర అడిగింది. యెలుకలు కొట్టాయనిచ్చిన గౌను రిపేర్ చేశావా? ఆ గౌను అయిదొందలు, నా బ్లౌజు వదులు చేశావా? మా అమ్మ చీరకొంగు కొరుగ్రి పట్టింది అది బాగు చేశావా?

సునీ తల వూపుతూ నవ్వింది. ఆ. ఆ. అన్నీ పూర్తయి నాయి బల్లమీదుంచాను, చూసుకోండి.

నువ్వు గూడా తీసుకోవూ? పండగ వస్తున్నదీ? అన్నది ప్రేమ ఒలకపోస్తూ.

నేను యెన్నిక చేసి తీసుకున్నది మీ మామయ్య మెచ్చరు. అది ఓల్డ్‌స్టాక్ అనో, మోసపోయావనో గేలి చేసి తిప్పి పంపేస్తారు, ఆయనే తెస్తారు, బాగున్నదని కట్టుకోవాలి. అందరూ తీసేప్పటికి గంట బట్టింది, వర్తకులు వెళ్ళిపోయారు.

రాత్రి భోజనాల సమయంలో వనమాల కబుర్లు చెప్పి నవ్విస్తు అన్నది. నేను రేపు నా క్వార్టర్సుకి వెళ్తానండీ శ్యామ సుందరంగారూ. మీ ఆతిధ్యానికి చాలా థాంక్స్, పోతే మీకు చాలా పరపతి వున్నదని తేలింది, కనక నాక్కూడా ఒక మగ వాడిని చూడండి. ఒంటరితనం దుర్భరమౌతున్నది. వినోద మిచ్చేందుకైనా ఒక మగవాడు యింట్లో వుండాలి. రేపు ఆది వారం విశ్రాంతిగా వెళ్ళి స్థిరపడి కుకింగ్ మొదలెట్టచ్చు.

ఆమె మాటలలోని వ్యంగ్యం అర్థంగానట్టు చూస్తు నవ్వు మొహంతోనే అన్నాడు శ్యామసుందర్.

అలాగే చాలామంది ఉన్నారు. మీకేం జాబ్ ఉన్నది సంపాదన ఉన్నది, తెలివితేటలున్నాయి, అందమున్నది.

ఫ్రెండ్లీగా ఉంటారు. అలా అంటూ సుశీవేపు చూసి అడిగాడు. నువ్వు గూడా చీరలు సెలెక్ట్ చేసి తీసుకున్నావా యెంత వెల గలవి తీశావు?

చీరలూ తీసుకోలేదు, రవికల గుడ్డలూ తీసుకోలేదు. వనమాలా తీసుకోలేదు, ఆ వర్తకులు మీ వాళ్ళకోసమే తెచ్చా మని ఖండితంగా చెప్పారు అని చేయి కడుక్కోటానికి లేచి పోయింది సుశీ.

అదే మంచి పని, ఇప్పటికే చాలా పెద్ద బిల్లే అందించాడు కాశోజీ. నువ్వు మరోసారి తీసుకోవచ్చు, నువ్విక్కడే ఉంటా వుగా, మావాళ్ళు రేపు వెళ్ళిపోతారు. తరుచూ రావచ్చా రా అని, కొనుక్కోండి అని కాశోజీ మరీ మరీ చెప్పితే ఇంటికి పంపమన్నాను. నీ యింటికెవరూ రారు.

## 11

వనమాల జిందగీ అనే చిత్రం చూస్తున్నది. శశిరేఖ ఆలస్యంగా వచ్చి, మనుషుల మధ్యగా వస్తుంటే లైట్ వేసి చూపుతున్నాడు. వచ్చి వనమాల పక్కన ఖాళీ సీట్లో కూచు న్నది. వనమాల గుర్తించింది.

ఒక్కర్తెవే వచ్చావేం? కూపీదారు రాలేదూ?

ష్! ఇంటర్వెల్ రానీ చెపుతా. అన్నది శశిరేఖ. చిత్రంలో కొట్లాట సీనులు చాలా సహజంగా ఉన్నాయి. కథ కుంటుపడినప్పుడల్లా పాత్రలు కొట్టుకుంటూనే ఉన్నారు. యెవ రికీ దెబ్బలు తాకవు, కొప్పులు చెరగవు.

వి[శాంతి వచ్చింది.

అట్లా పోదామా? ఇక్కడే కూచుందామా శశీ!

పోదాం రా అని లేచింది శశిరేఖ.

ఆట మొదలయాక వచ్చావేం? అది నీ అలవాటు గాదే. అని అడుగుతూ బోండాలు చూస్తున్నది వనమాల.

బాగా జిడ్డు పట్టింది, అదంతా వదిలించుకుని, అలంక రించుకుని వచ్చేవ్పటికి ఆట మొదలైంది. క్లోజ్ అనే బల్ల పెట్టాడు గడుగ్గాయి. అందరూ లోనకు దూరి యేమి చేస్తున్నా రని చూసి, వారిలాగే నేనూ టికెట్ సంపాయించా అన్నది శశిరేఖ. వనమాల అందించిన బోండా పచ్చడిలో ముంచి తినసాగింది.

[పేమాయణం సాగిస్తు జిడ్డు అంటావేం, నాకర్థంగాలేదు. బోయ్‌ఫ్రెండ్‌ను గూడా లాక్కురాకపోయావా? టికెట్ అన్నా కొనిబెట్టేవాడేమో, ఇపుడేమైందీ? వంటి జిడ్డు వదిలించుకుంటే చేతిజిడ్డు వదిలింది.

సుశీ చెప్పిందిగా మరిచినట్టున్నావే వనం! కనపడే దంతా నిజంగాదు. వినపడేదంతా సత్యంగాదు అన్నదిగా.

కోలా గావాలా? కాఫీయా! నేను అరెంజ్ తీసు కుంటున్నా.

నీ దయ! అన్నది నవ్వుతూ

అబ్బో! యేం సభ్యత! [దాక్ష తాగు.

మళ్ళా చిత్రం మొదలైంది, లోపలికెళ్ళారు. వనమాల మళ్ళా కదిలించింది, శశిరేఖ చెప్పలేదు, దాచుకో అని నెట్టింది. యెలాగైతేనేం చిత్రం ముగిసింది.

బయటికొచ్చారు.

నీ క్వార్టర్స్‌కి వెళ్దామా, రెస్టారెంట్‌కి వెళ్దామా? అనడిగింది శశిరేఖ.

దగ్గర్లో యేదీ లేదేమో! అన్నది వనమాల.

అంటే రెస్టారెంట్‌కి తీసుకెళ్ళు అని అర్థం. నే తీసికెళ్తా, అన్నది శశిరేఖ.

అదృష్టవశాత్తూ మూలగా రెండు కుర్చీలు, ఇద్దరికే బల్ల వున్న చోటు చూపించాడు వెయిటర్, మెను చూసి ఆర్డరిచ్చింది శశిరేఖ. డిమ్‌లైట్, సన్నగా విదేశీ సంగీతం వినవస్తున్నది.

ప్రపోజిషన్, తాంబూలాలు పుచ్చుకోటం ముగిశాయా? వయస్సు అడిగాడా వరుడు. వనమాల నవ్వుతున్నది.

అడిగితే నిజం చెపుతానేమిటి? చెప్పాలనెక్కడున్నదీ? చెపితే పుణ్యమొస్తుందా? నాకు తెలియక అడుగుతున్నాలే.

ఇలాగే జవాబిచ్చావా ప్రపోజ్ చేస్తే?

ప్రపోజిషన్ దాకా యెక్కడా? తనకు సంబంధాలొస్తున్నాయని మొదలెట్టాడు, లక్షల్లో ఉన్నదట బేరం.

పుణ్యకాలం గడిచిపోతున్నదని గుర్తుచేసి, తాడోపేడో తేల్చేయమనలేదూ నువ్వూ?

వేడి వేడి భోజనం వచ్చేసింది, ఆరగించసాగారు.

పేడు తేలిపోయింది వనం, ఆడదాని వయస్సు అడిగినా ఆడదాన్ని అందంగా లేవన్నా, వాడికి తగినంత సంస్కారం లేదని తెలిసిపోతుంది. వ్యవహారం బెడిసింది. నాకు వయస్సు ముదిరింది గనక యింకా యెక్కువ అచ్చుకోవాలేమోనని

హాస్యమాడితే, నువేమీ అచ్చుకోక్కర్లేదు అనలేదు. దాంతో ఒక సంగతి తేలిపోయింది.

ఉట్టికి ఒక చేరు తెగిపోయిందన్నమాట అన్నది వన మాల. సర్వర్ గులాబ్‌జామున్ కప్పులుంచాడు, రెండవ పారి వడ్డన చేయబోయాడు. వద్దు అన్నది. పులావ్ తింటు న్నది, గోంగూర కాబోలు, తమాషా రుచి.

నాలుగు చేర్లూ తెగినయ్యనే అనుకుంటే యే చింతా వుం డదు, వనమాల సర్వర్‌ని వెళ్ళనియ్యి అన్నట్టు సంజ్ఞ చేసింది. వనమాల వేపు చూసి పూరుకుని రసం తాగింది శశిరేఖ. సర్వర్ వెళ్ళిపోయాడు.

అయిపోయింది? నీకు స్థిరపడితే, నాకూ చూస్తా దాఘను డనుకున్నా అన్నది దీనంగా.

అనుకో, అనుకోటంలో తప్పేమీ లేదు. శ్యామసుందర్ అన్నాడంటివే, మీకేం జాబ్ చేస్తున్నారు. వగైరా, అలాగే కూపీదారు గూడానూ. నవ్వుతూనే సరాగం వెలిగించాడు. సుశీలాదేవి పరిస్థితే బాగున్నది, శ్యామసుందరంగారు గడసరి తనంగా ఆమెను తనకనుకూలంగా మలుచుకున్నారు. నాకా యన హీరోలాగా కనిపించాడు అన్నాడు కూపీదారు.

సంభాషణ మార్చాలని వనమాల, సుశీ యెందుకు భరి స్తున్నదో, ఆ హీరోతోనే యెందుకు కాలక్షేపం చేస్తున్నదో నా పేదబుర్రకి కర్థంగా లేదు. నువ్వు డిడక్ట్ చేశావా? వనమాల పెరుగు గిన్నె సూప్ నూ ముందు పెట్టుకుని తింటూ అడిగింది.

వీడి సంగతి తేలిపోయాక, సుశీని గురించి ఆలోచించి డిడక్ట్ చేశాను. మొదటి సంగతి, ఆమె రక్తంలో ఆ స్వభావ మున్నది. ఆమె స్వంత మేనత్తలిద్దరూ నోరుమూసుకు పడి వుండే తనువులు చాలించారు. సుశీ మధ్య మధ్య కబుర్లు చెపు తుంటే ఆ విషయం విన్నాను. రెండోది డిగ్రీ లేదు, ఆదుకునే వారు లేరని నిరాశపడింది. శశి గులాబ్ జామున్ తుంపి తింటూ అన్నది. వాళ్ళింట్లోనే కదిలిస్తే, 'నాది వన్‌వే టికెట్' అని నవ్వింది.

డిగ్రీ లేకుండానే జాబ్ సంపాయించి స్వతంత్రంగా జీవించేవారున్నారు అని సందేహం వెలిబుచ్చింది వనమాల.

అది వేరే పాయింట్. దానిమీద విడిగా రిసెర్చ్ చేయాలి, అదీ అన్నానేన్నను. మదుపుకి డబ్బు యేదీ? అని విషాదంగా నవ్వింది. మూడవది సుశీది సరిపెట్టుకుపోయే స్వభావం. ఉద్యోగాల్లోనూ బాధలున్నాయి గాదా, పూలబాట కాదు గదా జాబ్. అక్కడా అడిగే ఉండాలి, రాక్షసత్త్వం మీన్‌గా ఇన్‌డీసెంట్‌గా ప్రవర్తించటం, టక్కరితనం చేతగానివాళ్ళు యెక్కడికెళ్ళినా యిబ్బందులే యెదురౌతాయి. తెలివితక్కువ దాన్ని గనకనే లొంగదీయగలిగాడు. ఆత్మహత్యకన్న యిదే మంచి పద్ధతి అనుకుంటుంది. నువ్వు దాన్ని మాటల్లోకి దింపి అడిగి చూడు, నేను చెప్పిన మాటలే దాని నోటిద్వారా వింటావు. బిడ్డలేమౌతారోనని భయం, వెరపు, వెరిచింది గనకనే ఆమె పిల్లలప్పుడే యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్నారు. నాలు గోది ఫిలసాఫికలగా తర్కించుకుంటుంది, ఇంకోడితో పోయినా మొదటిస్థితికే వస్తాను, సంపాదన లేదైపాయె, రెండోవాడు

మంచిగా దయగా వుంటాడని నమ్మకమేమిటి? వాడి బంధువులూ, నా బంధువులూ రారని భరోసా యేమిటి? వరుగెత్తి పాలు తాగే కన్న కూర్చుండి నీళ్ళు తాగుదాము అనుకుంటుంది సుశీ.

ఆహా! అన్నది వనమాల, ఆశ్చర్యం కలిగింది, మరి నీ మాటా నా మాటా యేమిటి? కనుచూపు మేరలో శరుడైనా లేడే, మోసపోవాల్సిందేనా మన గతి అని నవ్వింది.

అక్కర్లేదు, నువే మోసం చేసి ప్రేమ అనే తీయని పదం వాడుతూ నమ్మించి పెళ్ళికి సిదం చేయాలి. తర్వాత డైవోర్సు వేపు నడిపించాలి, అదే సిసలైన ప్రేమ వివాహం. అలా చేయగలగటమే నాగరకత, మెత్తగా ఉన్నవాడిని చూసి మొత్తాలి. ఈ లోపల అదృష్టం కలిసొచ్చి సంతు కలిగితే, సంతానాన్ని లాక్కుని వాడి ముక్కు పిండి డబ్బు లాగోయాలి, దాసివాడిగా మార్చాలి, అదే సిసలైన ప్రేమ వివాహం. తినటమైపోయి పెద్దగా నవ్వసాగింది శశిరేఖ.

అయ్యో! శశీ! యిది రెస్టారెంట్, అలా పెద్దగా నవ్వరాదు, లే, లే, పోదాం, కర్చిఫ్‌తో మూతి అద్దుకుంటూ లేచి శశిరేఖనూ లేవదీసింది వనమాల.

స మా ప్తం.